క్లుప్తంగా

నిధులు విడుదల చేయాలి



మాక్లూర్: ఎస్సీ కమిటీ భవనానికి నిధులు ఇప్పించాలని మండలంలోని అడవి మామిడిపల్లి అంబేడ్కర్ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను కలిసి, సమస్యను విన్నవించారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎంపీని వారు సన్మానించారు. నాయకులు గంగోనే సంతోష్, శేఖర్, గంగాధర్, రాములు, స్వామి, బుర్రన్న, రమేష్‌లు ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్, అంబం (ఆర్) గ్రామాల్లో గురువారం ఎంపీడీవో సురేష్ బాబు పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం ఇవ్వాలని సూచించారు. అక్బర్‌నగర్‌కు ఉత్తమ పంచాయతీ అవార్డు రావడంతో జీపీ సిబ్బందిని, తాజా మాజీ సర్పంచ్‌ను అభినందించారు. ప్రత్యేకాధికారి సంతోష్ రెడ్డి, ఎంపీవో సాయిలు, కార్యదర్శులు గంగారాం, శ్రావణ్, ఏపీవో మనోహర్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



బోధన్: పట్టణంలో గురువారం కమ్యూనిస్టు పార్టీల విలీనం, ఐక్యతా జాతీయ మహాసభలు వాల్‌పోస్టర్లను సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆవిష్కరించారు. డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. మార్చి 3నుంచి 5వరకు ఖమ్మంలో మూడు కమ్యూనిస్టు పార్టీల విలీనం, ఐక్యతా జాతీయ మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు లక్ష్మణ్, సంతోష్, రాజు, ఖాజా, అర్షద్, నగేష్, మారుతి పాల్గొన్నారు.

'లక్‌పతి దీదీ'పై శిక్షణ



బాల్కొండ: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం 'లక్‌పతి దీదీ'పై మండల సమాఖ్య వీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీడీ రవీంధర్ మాట్లాడుతూ.. ఒక మహిళకు ఏడాదిలో లక్ష రూపాయల ఆదాయం సమకూర్చడం కోసం రుణాలను సమకూర్చడమే లక్‌పతి దీదీ లక్ష్యమన్నారు. శిక్షణ రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. డీపీఎం మారుతి, ఏపీఎంలు ప్రసాద్‌రావు, విక్రమ్‌రెడ్డి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



బాల్కొండ: బాల్కొండ ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆస్పత్రికి వెళ్లి సమస్యలను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు పూర్తిస్థాయిలో వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయుష్మన్ భారత్ సిబ్బంది తమవేతనాలను పెంచాలని వినతిపత్రం అందజేశారు. నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



కమ్మర్‌పల్లి: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత ఫలితాలు సాధించాలని కమ్మర్‌పల్లి ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. మండలంలోని హాసకొత్తూరు ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన కంప్యూటర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం డీఎల్ఎన్ చారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లపై నిర్లక్ష్యపు నీడ!

- నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారిన వైనం
- చోరీకి గురవుతున్న పరికరాలు



మాల్లారెడ్డి చెరువు సమీపంలో ఓపెన్ జిమ్

ఆర్మూర్‌టౌన్: పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం, యోగా, మానసిక ఉల్లాసమే లక్ష్యంగా ప్రభుత్వం పార్కుల ఆవరణలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసింది. ఆర్మూర్‌లోని పలు వార్డులలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసినా, నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రజలు రాకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఈక్రమంలో జిమ్‌లోని పరికరాలు చోరీకి గురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్మూర్‌లో 18 ఓపెన్ జిమ్‌లు..

ఆర్మూర్ పట్టణంలో మొత్తం 18 చోట్ల ఓపెన్ జిమ్‌లను మున్సిపల్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల నిధుల ద్వారా ఏర్పాటు చేశారు. ఒక్కోదానికి సుమారు రూ.10లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా, వాటిపై పర్యవేక్షణ సరిగాలేకపోవడంతో ఓపెన్‌జిమ్‌ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఓపెన్ జిమ్‌లో 8రకాల వ్యాయమానికి సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేశారు. కానీ నాణ్యత లేకపోవడం, నిర్వహణ గాలికి వదిలేయడంతో పలు చోట్ల పరికరాలు విరిగిపోయాయి. పట్టణంలోని మాల్లారెడ్డి చెరువు కింద ఉన్న ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో మ్యాట్‌లను, జిమ్‌కు సంబంధించిన పరికారాలను సైతం లేకుండా పోయాయి. మరికొని విరిగిపోయి ఉన్నాయి. పలు చోట్ల ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లకు ఫెన్సింగ్ లేకపోవడంతో జిమ్ పరికరాలు రక్షణ లేకుండా పోతున్నాయని ప్రజలు అంటున్నారు. నిర్వహణ గుత్తేదారు రెండు సంవత్సరాల పాటు మరమ్మతులు చేయించాలి. కానీ ఆయా చోట్ల ఎలాంటి మరమ్మతులు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓపెన్ జిమ్‌లకు మరమ్మతులు చేసి, నిర్వహణ సరిగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



చోరీకి గురైన జిమ్ పరికరాలు

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి..

ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసినప్పటికీ వాటి చుట్టూ ఫెన్సింగ్ వేస్తే బాగుటుంది. దీంతో జిమ్ పరికరాలు చోరీకి గురికాకుండా ఉంటాయి.

– సిద్ధార్థ్, ఆర్మూర్

మరమ్మతులు నిర్వహించాలి..

ఓపెన్ జిమ్‌లలో ఏర్పాటు చేసిన కొన్ని పరికరాలు విరిగిపోయాయి. వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలి. విరిగిన పరికరాలతో వ్యాయమం చేయలేక పోతున్నాం.

– అరుణ్, ఆర్మూర్

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

- అవసరమైన పనులకే మొదటి ప్రాధాన్యత
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



కూనేపల్లిలో అలుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రెంజల్(బోధన్): గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, దాని నుంచి బయటపడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కళ్యాపూర్, కూనేపల్లి, కిసాన్‌తండా, బాగేపల్లి గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించి స్థానికులతో మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకుందామని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకునాలని అధికారులకు సూచించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

సుదర్శన్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండుకాలు కప్పి ఆహ్వానించారు. కిసాన్‌తండా సర్పంచ్ జాదవ్ జమున దంపతులు, కళ్యాపూర్ ఉప సర్పంచ్ జల్లయ్య, కూనేపల్లి నుంచి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రొడ్డ లింగం కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు మొబిన్‌ఖాన్, ఒడ్డెక్క మోహన్, సతీష్, సాయిలు, శ్రీనివాస్‌గౌడ్, రొడ్డ లింగం, నాగభూషణంరెడ్డి, సాయరెడ్డి, మర్ల రమేశ్, నర్సయ్య, సాయిబాబగౌడ్, జావీద్, క్రిష్ణ, పోచయ్య, నితిన్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, కోటార్మూర్, ఒడ్డెర కాలనీతో పాటు చేపూర్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో రాజ గంగారం గురువారం తనిఖీ చేశారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సీ గ్రేడులో ఉన్న వారిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విద్య

రుద్రూర్: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని డిప్యూటి డీఎంహెచ్‌వో విద్య అన్నారు. కోటగిరి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మహిళ, శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'బేటి బచావో–బేటి పడావో'పై అవగాహన, రీఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మహిళల సంరక్షణ, వారి అభ్యున్నతికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీడీపీవో జానకమ్మ, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, అధికారులు గోవర్ధన్, సుప్రియ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా కవలల దినోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో గురువారం కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న కవలల విద్యార్థులు ఆటపాటతో సందడి చేశారు. హెచ్‌ఎం కవితాదివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నందిపేట్(ఆర్మూర్): నందిపేటలోని తెలంగాణ ఉద్యమకారుడు మాజీ కోఆప్షన్ సభ్యుడు భారీభాయ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో గురువారం బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పరామర్శించారు. నాయకులు ముత్యం, సయ్యద్ హుస్సేన్, మనోజ్ రావు, మదర్‌బాయ్ పాల్గొన్నారు

పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఒడ్డెరకాలనీ ప్రాథమిక పాఠశాలకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు మోహన్‌దాస్, హేమలత దంపతులు వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ ఏసీపీకి సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏసీపీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ బస్వారెడ్డిని గురువారం బీఆర్ఎస్ నాయకులు, జీజీ ఫౌండేషన్ సభ్యులు సన్మానించారు. నాయకులు గుజరాతి నివేదన్, దయానంద్, కిషన్, సుధాకర్, నరేందర్, క్రాంతి, గుంజల పృథ్వి, సుంకరి రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చింతకుంట ప్రత్యేక అధికారికి..



వర్ని: మోస్రా మండలం చింతకుంట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ప్రవీణ్‌ను గురువారం గ్రామస్తులు సన్మానించారు. కార్యదర్శి భూమేష్, మాజీ సర్పంచ్ పోతారెడ్డి, మధుసూదన్ రెడ్డి ,మహమ్మద్ గౌస్, చిన్నపోతారెడ్డి, ఏలియా, నాగుల శ్రీను పాల్గొన్నారు.

ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవీపేట: ఆర్మీ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు తేజస్ డిఫెన్స్ అకాడమీ (కరీంనగర్) ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి, శిక్షణ ఇస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ సీహెచ్ సతీష్ రావ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 98494 66661ను సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌లోకి వర్ని ఎంపీపీ?



వర్ని: వర్ని ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఎంపీపీతో పాటు మరో నలుగురు మాజీ సర్పంచులు, మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రెండు రోజుల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది

కరువు భత్యాన్ని అమలు చేయాలి

బాల్కొండ: బీడీ కార్మికులకు కరువు భత్యాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, ప్రధాన కార్యదర్శి నజీర్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు రోజుకు కనీసం వెయ్యి బీడీల పని కల్పించాలన్నారు. నెలలో 26 రోజులు పని ఉండాలన్నారు. లేదంటే బీడీ కార్మికులతో భారీ ర్యాలీ, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు అభినందన



మోర్తాడ్: మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రణతి, అంజలి ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ చాటారు. ఈసందర్భంగా గురువారం విద్యార్థినులను లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ అధ్యక్షుడు మామిడాల మనోహన్ అభినందించారు. క్లబ్ సభ్యులు గోపిడి సత్యనారాయణ, సామ శ్రీనివాస్, వాంకారి శ్రీనివాస్, కుదురుపాక ప్రవీణ్, హజారి వినోద్, జక్కం రాజు ఆర్య, నిమ్మ రాజన్న, తీగెల రమేష్, పబ్బ సంజీవ్, నూతికట్టు గిరిధర్, హెచ్‌ఎం వినోద్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో జెడ్పీ నిధులతో సీసీ డ్రెయిన్, రోడ్డు పనులను జెడ్పీటీసీ భారతీ రాకేష్‌చంద్ర, బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఎంపీటీసీలు గుడాల గంగాధర్, నోముల గంగారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, నచ్చన్నగారి గంగారెడ్డి, డాక్టర్ మారుతి, ఏంగంటి రవి, ఎనుగంటి నాగరాజు, నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బోధన్ బీజేపీ సమావేశం

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలోని సరయూ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బోధన్ బీజేపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రకరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొమరంభీమ్ క్లస్టర్ విజయ్ సంకల్ప యాత్ర(బస్సుయాత్ర) సందర్భంగా ఈ సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీలు ఉదయం 10గంటల వరకు హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అర్వింద్, నియోజకవర్గ బాధ్యులు మోహన్‌రెడ్డి, మేడపాటి ప్రకాశ్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

అన్నదాతలపై పోలీస్ కాల్పులు అమానుషం



ఆర్మూర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఆర్మూర్/బోధన్‌టౌన్/నందిపేట్: ఢిల్లీలో నిరసన తెలపడానికి వెళుతున్న అన్నదాతలపై హర్యానా పోలీసులు కాల్పులు జరపడం అమానుషమని రైతు, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం ఆర్మూర్, బోధన్, నందిపేట్‌లలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆర్మూర్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో, బోధన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆర్మూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమేశ్వర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మాట్లాడుతూ.. రైతన్నలపై దుర్మార్గంగా కాల్పులు జరిపిన హర్యానా పోలీసులను వెంటనే హత్యానేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు చట్టాలను అమలు చేయాలని కోరుతూ గురువారం ప్రజాపంథా ఆధ్వర్యంలో నందిపేట తహసీల్దార్ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు దేవరాం, సూర్య శివాజీ, గంగాధర్, రాజలింగం, ఆనంద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.







బోధన్ పట్టణంలో.. నందిపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు.. ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆధ్యాత్మికం..

శ్రీవారికి సుప్రభాత సేవ




మాక్లూర్: మండలంలోని అపురూప ఆలయంలో గురువారం వేంకటేశ్వర స్వామివారికి సుప్రభాతసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కుమార స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్‌పర్సన్ అమృతలత, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో అన్నదానం



ఆర్మూర్‌టౌన్: జిల్లా నుంచి అయోధ్యకు వెళ్లే వీహెచ్‌పీ కార్యకర్తలకు వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్ ఆధ్వర్యంలో 11మంది (ప్రభందకులు) వివిధ సేవలు అందిస్తున్నారు. కార్యకర్తలకు వసతులు, అన్నదానం, రవాణ సౌకర్యం, దర్శనం వంటివి కల్పిస్తున్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి వారికి పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ ఈవో వేణు, ఎండోమెంట్ ఏసీ సుప్రియ, గ్రామ పెద్దలు మిద్దె చిన్నయ్య, మిద్దె నరేందర్, విజయ్ కుమార్‌గౌడ్, వెల్మల విజయ్‌కుమార్, సురేష్, శ్రీనివాస్, గంగాధర్, బాల్‌కిషన్, శేఖర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



నవీపేట: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో గురువారం అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. వేడుకలకు హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి భక్తులకు ప్రవచనాలు చేశారు. భక్తి భావనతో ఆలయాల నిర్మాణానికి ముందుకు రావడం ఆదర్శనీయమన్నారు. లింగేశ్వర గుట్ట పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్, లింగమయ్య గుట్ట పీఠాధిపతి సిద్దేశ్వర మహారాజ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శివ శ్రీనివాసుని ఉత్సవాలు..

బాల్కొండ: ముప్కాల్‌లోని దూలగుట్ట వద్ద గల శివ శ్రీనివాసుడి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా అర్చకులు కలశ స్థాపన, యజ్ఞం నిర్వహించారు. మూడు రోజుల పాటు శ్రీనివాసుని ఉత్సవాలు కొనసాగనున్నాయి.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్‌లో బంగారు వెంకన్న బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు స్వామివారి కల్యాణం, శనివారం చక్రస్నానం, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి మల్లన్న ఉత్సవాలు..

బాల్కొండలోని మల్లన్నగుట్ట, మండలంలోని బోదేపల్లి, నాగాపూర్, బస్సాపూర్, ఇత్వార్‌పేట్ గ్రామాల్లో శుక్రవారం నుంచి మల్లన్న ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయా ఆలయ కమిటీల సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సీడే(రథం) ఊరేగింపు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇసుక నిల్వలకు వేలం

రెంజల్(బోధన్): గతంలో పట్టుబడిన అక్రమ ఇసుక నిల్వలకు గురువారం తహసీల్దార్ ఖలీం వేలం నిర్వహించారు. పేపర్‌మిల్ గ్రామంలో మూడు టిప్పర్లు, తహసీల్దార్ కార్యాలయం వద్ద రెండు ట్రాక్టర్ ఇసుక నిల్వలకు అధికారులు ప్రభుత్వ పాటగా రూ.19,800 ధర నిర్ణయించారు. చివరకు రూ. 24,200లకు నీలాకు చెందిన యువకుడు దక్కించుకున్నాడు.

కేజీబీవీలో వసూళ్లపై విచారణ

రుద్రూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఫేర్‌వెల్ పార్టీ సందర్భంగా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంఈవో శాంతకుమారి గురువారం విచారణ చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా మాట్లాడారు. విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం వారి అంగీకారం మేరకు ఫేర్‌వెల్ పార్టీని నిర్వహించినట్లు విచారణలో వెల్లడైందని ఎంఈవో పేర్కొన్నారు. ఫేర్‌వెల్ పార్టీ కోసం డబ్బులు తీసుకురావాలని ఎవరూ ఒత్తిడి చేయలేదని తామే డబ్బులు ఇచ్చినట్లు విద్యార్థులు చెప్పినట్లు ఎంఈవో తెలిపారు.

వాగులో సరిహద్దు సర్వే

వేల్పూర్: మండలంలోని జానకంపేట, పచ్చల నడ్కుడ గ్రామాల మధ్య నెలకొన్న పెద్దవాగు సరిహద్దు విషయమై సర్వే అధికారులు గురువారం సర్వే చేపట్టారు. జిల్లా సర్వే ఏడీ శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వేయర్లు సాయిలు, ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు వాగులో సర్వే నిర్వహించారు. అనంతరం ఇరు గ్రామాల వారిని పిలిచి వివరించారు. రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదం తీవ్రంగా ఉండడంతో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. రెండు గ్రామాల్లో 144 సెక్షన్‌ను అమలు చేశారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	క్రాక్-జీతేగా తో జీయేగా (హిందీ) - 10.10, 3.40, 9.45 తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి (తెలుగు) - 1.30
స్క్రీన్-2 –	సిద్ధార్థ రాయ్ (తెలుగు) - 3.00, ఊరు పేరు భైరవ కోన(తెలుగు) - 6.10
స్క్రీన్-3 –	ఆర్టికల్-370 (హిందీ) - 1.00, 7.10, 10.35 సుందరం మాస్టర్ (తెలుగు) - 4.25
స్క్రీన్-4 –	ముఖ్యగమనిక (తెలుగు) - 1.05 మస్తు శాడీస్ ఉన్న (తెలుగు) - 3.50, 10.10 హనుమాన్(తెలుగు) - 6.50